రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి

మున్సిపల్ కార్యాలయం ఎదుట రైతు సత్యాగ్రహ దీక్ష చేస్తున్న భారతీయ కిసాన్ మోర్చా నాయకులు

కామారెడ్డి, జూలై 11 : భారతీయ కిసాన్ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం, అంబేద్కర్ విగ్రహం ఎదుట రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, ఎకరాకు రూ.15 వేల రైతు భరోసా చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం రైతు సత్యాగ్రహ దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఎటువంటి ఆంక్షలు లేకుండా రూ.2 లక్షల వ్యవసాయ రుణాలను బేషరతుగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు సైతం సంవత్సరానికి రూ.15 వేల ఆర్థిక సహకారం, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ప్రధానమంత్రి పంటల బీమా యోజనను వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, నాయకులు విపుల్, వేణు, వెంకట, రాజు, రంజిత్, శ్రీధర్, శ్రీనివాస్, భరత్, రజినీకాంత్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

కామారెడ్డి, జూలై 11 : జిల్లా కేంద్రంలోని వీఆర్కే జూనియర్ కళాశాలలో డ్రగ్స్ వాడకం, పర్యవసానాలు, నివారణ చర్యలు, తీసుకోవాల్సి జాగ్రత్తల గురించి డీఎస్పీ నాగేశ్వర్‌రావు గురువారం అవగాహన కల్పించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం డ్రగ్స్ నివారణ అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, దేవునిపల్లి ఎస్సై రాజు, కళాశాల సీఈవో జైపాల్‌రెడ్డి, డీన్ నవీన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉపాధి హామీ సోషల్ ఆడిట్

రాజంపేట్, జూలై 11 : మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆడిట్ నిర్వహించేందుకు సోషల్ ఆడిట్ బృందం గురువారం మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో రాజేశం సమీక్షా సమావేశం నిర్వహించారు. శుక్రవారం నుంచి సభ్యులు గ్రామాల్లో ఆడిట్ నిర్వహించేందుకు వెళ్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీవో రఘురాం, ఏపీవో సక్కుబాయి, ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

'నేడు చలో కలెక్టరేట్'ను విజయవంతం చేయాలి

కామారెడ్డి, జూలై 11 : జిల్లా కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం చలో కలెక్టరేట్ ముట్టడి ఉంటుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముదాం అరుణ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని చలో కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిచ్చామని అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మణికంఠ, నాయకులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

మాటాలడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి, జూలై 11 : నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ వివిధ శాఖల ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, నేషనల్ హైవే, ఆర్‌డబ్ల్యూఐడీసీ, టీజీఎం ఐడీసీ, పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ అధికారులు, డీబ్ల్యూ, డీఈవో, సీపీవోలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల ద్వారా చేపట్టిన నూతన నిర్మాణాలు, మరమ్మతుల పురోగతిపై శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలతోపాటు ఎస్డీఎఫ్, డీఎంఎఫ్టీ, సీడీపీ తదితర నిధులతో ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్‌టీజీ ఈడబ్ల్యూ, ఐడీసీ, టీఎస్ ఐడీసీ, పబ్లిక్ హెల్త్ తదితర శాఖల ద్వారా రోడ్లు, వివిధ శాఖల భవనాల నిర్మాణాలు, కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టుల పెండింగ్ పనులు, మెడికల్ కాలేజ్, హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణం, అంగన్‌వాడీ భవనాలు, అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి, మిషన్ భగీరథ తాగునీరు సరఫరా, నేషనల్ హైవే పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉండాలి

బీబీపేట్, జూలై 11: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి నవీన్ అన్నారు. మాందాపూర్ గ్రామంలో గురువారం పారిశుద్ధ్య పనులను పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో చేయించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నామని తెలిపారు. గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

'తైబజార్ వేలం నిర్వహించాలి'

మాచారెడ్డి, జూలై 11 : తైబజార్ వేలం నిర్వహించాలని గజ్యానాయక్‌తండా, మాజీ సర్పంచ్ హంజీనాయక్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తైబజార్ వేలం నిర్వహించకపోవడంతో ప్రైవేట్ సిబ్బందితో వసూలు చేస్తున్న తైబజార్ డబ్బులు పక్కదారి పడుతున్నాయని ఆరోపించారు. మూడు నెలల నుంచి ట్రెజరీఖాతాలో కేవలం ముప్పైవేలు మాత్రమే జమచేశారని, కనీసం రూ.లక్ష జమచేయాలని ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి రిజ్వానాను ప్రశ్నిస్తే తమకు దురుసుగా సమాధానం చెబుతుందని అన్నారు. ఈ విషయమై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అధికారులు స్పందించాలని కోరారు.

టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు ఒరిజినల్ మెమోలు తీసుకోవాలి

కామారెడ్డి, జూలై 11 : టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సుకు సంబంధించిన ఒరిజినల్ మెమోలు తీసుకోవాలని డీఈవో రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (టీసీసీ) డ్రాయింగ్ లోయర్ గ్రేడ్, హయ్యర్ గ్రేడ్, టైలరింగ్ ఎంబ్రాయిడరీ లోయర్ గ్రేడ్, టైలరింగ్ ఎంబ్రాయిడరీ హయ్యర్ గ్రేడ్ పరీక్ష ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఒరిజినల్ మెమోలు ఈ నెల 12వ తేదీ శుక్రవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుంచి తీసుకోవాలని సూచించారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

కామారెడ్డి, జూలై 11 : కామారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదులు గురువారం విధులు బహిష్కరించారు. సిద్దిపేటలో న్యాయవాదిపై పోలీసుల దాడికి నిరసనగా కామారెడ్డి కోర్టు న్యాయవాదులు విధులను బహిష్కరించారు. కామారెడ్డి అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ సభ్యులు విధులను బహిష్కరించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ.. న్యాయవాదులపై పోలీసులు తరచూ దాడి చేయడం సమంజసం కాదని, దీనిని కామారెడ్డి తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వారిపై బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణకు మెమోరాండం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బండారి సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చింతల గోపి, న్యాయవాదులు జగన్నాథం, అమృత్‌రావు, శ్యాంగోపాల్ రావు, సిద్దిరాములు, మాయా సురేశ్, రత్నాకర్ రావు, నరేందర్‌రెడ్డి, నరేశ్, చందర్, నర్సింహారెడ్డి, లైబ్రరీ సెక్రటరీ రజినీకాంత్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరిస్తున్న న్యాయవాదులు

భిక్కనూరు ప్రభుత్వ దవాఖానకు పురస్కారం

భిక్కనూరు, జూలై 11 : మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాకు ఉత్తమ కుటుంబ నియంత్రణ పురస్కారం లభించినట్లు మండల వైద్యాధికారిణి యోమిమా తెలిపారు. జిల్లా కేంద్రంలోని వైద్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్ గురువారం ఆమెకు ప్రశంసాపత్రంతోపాటు మెమెంటోను బహూకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రతి ఒక్కరూ కుటుంబ నియంత్రణ పాటించాలని అన్నారు.

అవార్డు స్వీకరిస్తున్న భిక్కనూరు వైద్యాధికారి యోమిమా

కొనసాగుతున్న వనమహోత్సం

లింగంపేట/నిజాంసాగర్/నస్రుల్లాబాద్, జూలై 11: జిల్లా వ్యాప్తంగా వన మహోత్సవంలో భాగంగా ప్రజలు ఇండ్ల వద్ద నాటడానికి అధికారులు మొక్కలను పంపిణీ చేస్తున్నారు. నాటిన ప్రతి మొక్కనూ రక్షించాలని సూచిస్తున్నారు. లింగంపేట మండలంలోని శెట్పల్లి గ్రామంలో ఎక్సైజ్ అధికారులు 1500 ఈత మొక్కలు, నల్లమడుగు గ్రామంలో ఈజీఎస్ కూలీలు మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ షాకీర్, ఎంపీడీవో నరేశ్‌తోపాటు ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేటలో వనమహోత్సవంలో భాగంగా ఇంటింటికీ ఆరు మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో, అచ్చంపేట గ్రామ ప్రత్యేక అధికారి గంగాధర్ పాల్గొని జీపీ ఆవరణలో మొక్కను నాటారు. మాజీ ఎంపీటీసీ రమేశ్ తోపాటు లక్ష్మయ్య గుప్తా, శ్రీనివాస్, బలరాం, వెంకటరాము లు, నాగయ్య పాల్గొన్నారు. నస్రుల్లాబాద్ శివారులోని అటవీ ప్రాంతంలో వనమహోత్సవ కార్యక్రమంలో ఎంపీడీవో నీలావతి పాల్గొని మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎంపీవో రాము, పంచాయతీ కార్యదర్శి సవిత, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా శ్రీజగన్నాథ రథయాత్ర

రథయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

కామారెడ్డి, జూలై 11 : జిల్లా కేంద్రంలో హరే కృష్ణ ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీజగన్నాథ రథయాత్ర మహోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. జెండా ఊపి రథయాత్రను ఆయన ప్రారంభించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రథయాత్రలో పాల్గొంటే పుణ్యం కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు శ్రీమాన్ వెంకటదాస్, కమల లోచన్ దాస్, శ్రీరామ్ దాస్, బలరాం దాస్, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

మాచారెడ్డి, జూలై 11 : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. పాల్వంచలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కోడ్ హోప్ గ్లోబల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్, సైన్స్, ఎలక్ట్రానిక్ ల్యాబ్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్‌లో పరిజ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. పాఠశాలలో ల్యాబ్స్ ఏర్పాటు చేసిన కోడ్ హోప్ గ్లోబల్ సంస్థ సభ్యులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డీఈవో రాజు, ఎంఈవో ఎల్లయ్య, డీఎస్‌వో సిద్ధిరాంరెడ్డి, ఎంపీడీవో గోపీబాబు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు వీడ్కోలు

కామారెడ్డి రూరల్, జూలై 11 : కామారెడ్డి మండలం క్యాసంపల్లిలో ఉన్న ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు సంతోష్‌కుమార్, సురేందర్, అఖిల్, హుస్సేన్, ఉద్యోగోన్నతి పొందిన ప్రకాశం, అజ్జును ప్రధానోపాయుడు, ఉపాధ్యాయులు గురువారం శాలువాతో సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గీతా, ఉపాధ్యాయులు నరసింహారావు, తాడ్వాయి శ్రీనివాస్, సదాశివుడు, నరసింహులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్ గ్రామ శివారులో మొక్కలు నాటుతున్న ఎంపీడీవో, ఎంపీవో

ప్రభుత్వ కాలేజీల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

అధ్యాపకులతో మాట్లాడుతున్న జిల్లా ఇంటర్ విద్యాధికారి సలాం

జిల్లా ఇంటర్ విద్యాధికారి షేక్ సలాం

లింగంపేట, జూలై 11: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి షేక్ సలాం అన్నారు. లింగంపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ పొందిన విద్యార్థుల సంఖ్యను కాలేజీ ప్రిన్సిపాల్ నరేందర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 131 మంది విద్యార్థులు చేరినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటర్‌లో ప్రవేశం పొందేందుకు ఈనెల 31వతేదీ వరకు అవకాశం ఉన్నదని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా కాలేజీకి వచ్చేలా చూడాలన్నారు. విద్యార్థుల హాజరు శాతంతోపాటు ఉత్తీర్ణత శాతం పెంచేందుకు అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థుల్లోని ప్రతిభను పరీక్షించారు. ఆయనవెంట అధ్యాపకులు శివ, నాగు, ధర్‌సింగ్, దుర్గయ్య, రాజయ్య, స్వామి, శ్రీలత, అంజమ్మ, రజాక్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ఎరువులు, పురుగుమందుల దుకాణాల తనిఖీ

డోంగ్లీ, జూలై 11: మండల కేంద్రం డోంగ్లీలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను జిల్లా వ్యవసాయాధికారిణి భాగ్యలక్ష్మి గురువారం తనిఖీ చేశారు. దుకాణాల్లోని స్టాక్ రికార్డులు పరిశీలించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను అందజేయాలని డీలర్లను ఆదేశించారు. దుకాణాల్లో కొనుగోలు చేసిన ఎరువులు, విత్తనాలకు సంబంధించిన రసీదులను రైతులు భద్రంగా ఉంచుకోవాలన్నారు. రైతులు వ్యవసాయాధికారుల సూచనల మేరకు ఎరువులు, మందులు వాడాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాజు, పీఏసీఎస్ ఉప కార్యదర్శి వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

స్టాక్ వివరాలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారిణి

దివ్యాంగ చిన్నారులకు

ఫిజియోథెరపీ

గాంధారి, జూలై 11: మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో దివ్యాంగ చిన్నారులకు గురువారం డాక్టర్ సారిక ఫిజియోథెరపీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నరాల బలహీనతతో బాధపడే చిన్నారులకు క్రమం తప్పకుండా వ్యాయామం చేయించాలని సూచించారు. దీంతో అవయవాల కదలికల్లో ఫలితం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో రిసోర్సు టీచర్లు పెంటయ్య, సాయన్న, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బగళాముఖి పీఠంలో

ప్రత్యేక పూజలు

ఎల్లారెడ్డి రూరల్, జూలై 11: ఎల్లారెడ్డిలోని బగళాముఖి పీఠాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతరంపురం జిల్లా ధర్మవరం మున్సిపల్ వైస్ చైర్మన్ నాగరాజు దంపతులు గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పీఠంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వైస్‌చైర్మన్ దంపతులను పీఠం నిర్వాహకుడు క్రాంతి పటేల్ సన్మానించి, అమ్మవారి క్యాలెండర్‌ను బహూకరించారు.

పడకేసిన పారిశుద్ధ్యం

నాగిరెడ్డిపేట, జూలై11: మండలంలోని వదల్‌పర్తి గ్రామంలో పారిశుద్ధ్యం పడకేసింది. కాలనీల్లో డ్రైనేజీలను శుభ్రం చేయడంలేదు. దారికి ఇరుపక్కల గడ్డి పెరిగి అపరిశుభ్రంగా మారింది. రాత్రి సమయంలో ఇండ్ల నుంచి బయటికి రావాలంటే ప్రజలు భయపడుతున్నారు. దోమలు పెరిగి జ్వరాల బారిన పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీలు శుభ్ర చేయించాలని, రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

వదల్‌పర్తిలో డ్రైనేజీపై పెరిగిన పిచ్చి మొక్కలు

ఉత్తమ సేవలకు అవార్డుల ప్రదానం

అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డులను అందుకుంటున్న ఎల్లారెడ్డి ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్రమోహన్, సదాశివనగర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆస్మా

ఎల్లారెడ్డి/ రామారెడ్డి, జూలై 11: ఎల్లారెడ్డి ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్రమోహన్‌కు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి లక్ష్యా అవార్డును ప్రదానం చేశారు. జిల్లా కేంద్రం కామారెడ్డిలో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన అవార్డును ప్రదానం చేశారు. దవాఖానలో మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ విజయలక్ష్మి, డీఎంఅండ్‌హెచ్‌వో చంద్రశేఖర్, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో శోభారాణితోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలను అందించినందుకు సదాశివనగర్ పీహెచ్‌సీకి గుర్తింపు లభించింది. ఈ మేరకు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డీఎంహెచ్‌వో చంద్రశేఖర్‌తో కలిసి సదాశివనగర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆస్మాకు అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆస్మా మాట్లాడుతూ.. దవాఖాన సిబ్బంది, గ్రామస్తుల సహకారంతో పీహెచ్‌సీకి అవార్డు రావడం సంతోషంగా ఉన్నదన్నారు. అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్, లేబర్ డిపార్ట్‌మెంట్, లాబొరేటరీ, ఫార్మసీ, కమ్యూనిటీ హెల్త్ విభాగాల్లో సదాశివనగర్ పీహెచ్‌సీ వందకు 83శాతంతో మెరుగైన సేవలను అందించినట్లు జాతీయ బృందం సభ్యులు నిర్ధారించారని తెలిపారు.

కామారెడ్డి, జూలై 11: కామారెడ్డి మైనార్టీ గురుకుల కాలేజీని జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి దయానంద్ గురువారం సందర్శించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ప్రిన్సిపాల్ ఇంతియాజ్ అలీ, అధ్యాపకులు ఉన్నారు.

పెండింగ్ బిల్లులు ఇప్పించాలని

ఎంపీడీవోకు వినతి

లింగంపేట, జూలై 11: గ్రామ పంచాయతీ నుంచి తనకు రావాల్సిన బిల్లులు ఇప్పించాలని కోరుతూ మండలంలోని రాంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పుల్లబోయిన సాయిలు ఎంపీడీవో నరేశ్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. తాను సర్పంచ్‌గా పని చేసిన సమయంలో గ్రామంలో ఎల్ ఈడీ విద్యుత్ దీపాలు అమర్చినట్లు తెలిపారు. వాటి కోసం రూ.87,775 ఖర్చు చేయగా.. రూ.57,775 మాత్రమే చెల్లించారన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శిని మిగిలిన డబ్బుల కోసం అడుగగా.. ఎలాంటి డబ్బులు ఇచ్చేది లేదని సమాధానం ఇస్తున్నారని ఎంపీడీవోకు వివరించారు. విచారణ చేపట్టి తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని ఎంపీడీవోకు సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నాడు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రికన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న HIV ఎయిడ్స్ నివారణ కార్యక్రమము (టార్గెటెడ్ ఇంటర్‌వన్షన్ ప్రాజెక్ట్) నిజామాబాద్ సైట్‌లో పనిచేయడానికి Out Reach Staff నిజామాబాద్‌లో పనిచేయడానికి ఇద్దరు మహిళలు + బోధన్‌లో పనిచేయడానికి ఇద్దరు మహిళలు + ఆర్మూర్ లో పనిచేయడానికి మహిళ ఒకరు కావలెను. (అర్హత: ఇంటర్ పాస్) (గౌరవ వేతనం 10500+TA 1500), మరియు మహిళ పీర్ ఎడ్యూకేటర్‌లు (10th P/F) నిజామాబాద్ నందు -6, బోధన్-4, ఆర్మూర్-2 కావలెను, గౌరవ వేతనం 4000/-+ 600/- Note : HIV నివారణలో పనిచేసిన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.అప్లికేషన్ సమర్పించడానికి చివరి తేది: 15-07-2024 సాయంత్రం 5-00 గం॥ల వరకు. సెల్:9885715897,8639422001.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ఫోటో అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

CHANGE OF NAME

★I, JAGIRAPU KISTAIAH (Old name) H.No. 2-28/1, Morthad Ramannapet, Nizamabad. Hence Changed my name as JAGIRAPU KRISHNA REDDY S/o. YELLAIAH (New name)
NTZ-340171

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మక్కజొన్నను ఆశించిన మొగి, కత్తెర పురుగు

బేగంపూర్ శివారులో రైతులు సాగుచేస్తున్న మక్కజొన్న, ఇన్‌సెట్‌లో మక్కజొన్నపై పురుగు

పెద్దకొడప్‌గల్, జూలై 11: వ్యవసాయ అధికారులు పంటలపై రైతులకు సలహాలు, సూచనలు అందించకపోవడంతో వారికి సాగులో ఇబ్బందులు తప్పడం లేదు. మండలంలోని బేగంపూర్ శివారులో రైతులు సాగుచేస్తున్న మక్కజొన్నపంటకు మొగి, కత్తెర పురుగులు ఆశించాయి. వ్యవసాయాధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని, ఏ మందులు వాడాలో అవగాహన కల్పించడం లేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రైతులకు సౌకర్యంగా ఉండేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ క్లస్టర్లను ఏర్పాటు చేసింది. ఏఈవోలను అందుబాటులో ఉంచి రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించింది. కానీ ప్రస్తుతం వ్యవసాయాధికారులు అందుబాటులో ఉండడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

బీబీపేట్, జూలై 11: బీబీపేట్‌తోపాటు ఉప్పర్‌పల్లి గ్రామంలో పంచాయతీ కార్యాలయాన్ని డీఎల్పీవో శ్రీనివాస్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ రికార్డులను పరిశీలించారు. అనంతరం నర్సరీ తదితర అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. అంటువ్యాధులు రాకుం డా ప్రజలు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అనంతరం ఉప్పర్‌పల్లి గ్రామంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీవో కృష్ణ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు రమేశ్, వెన్నెల, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'బేటీ బచావో బేటీ పడావో 'లో డీఎల్పీవో శ్రీనివాస్

బదిలీపై వెళ్తున్న

ఉపాధ్యాయులకు సన్మానం

సన్మానం పొందిన బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు

నాగిరెడ్డిపేట, జూలై 11: మండలంలోని బొల్లారం ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఐదుగురు ఉపాధ్యాయులను గురువారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు కలిసి బదిలీపై వ